**Andhra Paper Limited**
(Formerly known as International Paper APPM Limited)

# నాణ్యత, పర్యావరణం, ఆరోగ్యం & భద్రత (QEHS) విధానం

భారతదేశంలో ఆంధ్ర పేపర్ లిమిటెడ్ (APL) పల్ప్, పేపర్ మరియు పేపర్ బోర్డుల ప్రముఖ తయారీదారులలో ఒకటి. మా పనితీరును నిరంతరం మెరుగు పరుస్తూ, స్థిరమైన వృద్ధిని సాధించుటకు, మా యందు ఆసక్తిగల వినియోగదారులు, వాటాదారులు, ఉద్యోగులు మరియు ఇతర ఆసక్తి గల వర్గాల అవసరాలను తీర్చడంలో, విలువలను జోడించటకు, నాణ్యత, పర్యావరణం, ఆరోగ్యం మరియు భద్రత విధానాలలో అత్యున్నతమైన ప్రామాణికాలను పాటించుటకు APL లో మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాము.

వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు మరియు సేవలను అందించడానికి మరియు స్థిరమైన వృద్ధిని సాధించుటకు తగిన విలువలను జోడించుట అనగా (ఎ) ఉత్పత్తులు మరియు సేవలను  బాధ్యతాయుతమైన పద్ధతి ద్వారా సేకరణ, (బి) ఉత్పత్తులు మరియు క్రయ విక్రయాలలో అత్యున్నత నాణ్యత ప్రామాణాలను పాటించుట (సి) సమర్థవంతమైన సరఫరా విధానాలను పాటించుటకు APL కట్టుబడి ఉంది.

APL వ్యాపారానికి పునాది అయిన స్థిరమైన పద్ధతుల ద్వారా మా ఉత్పత్తుల రూపకల్పన, తయారీ, పంపిణీ, వినియోగం మరియు వాటి జీవిత కాల దృక్పధం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మేము ఈ విధముగా ప్రయత్నిస్తాము. ఎ) మా ఉత్పత్తులు, సేవలు మరియు కార్యకలాపాలను తగిన శ్రద్ధతో సమీక్షించడం ద్వారా పర్యావరణ ప్రభావాన్ని నివారించడం మరియు తగ్గించడం (బి) మేము పనిచేసే ప్రదేశం యొక్క పరిసరాల  ప్రయోజనం కొరకు మా వనరులు, సౌకర్యాలు మరియు సంబంధిత వ్యాపార కార్యకలాపాలను బాధ్యతాయుతంగా నిర్వహించడానికి మేము కట్టుబడి ఉన్నాము.

ఉద్యోగులు మరియు అన్ని స్థాయిలలోని వాటాదారులందరి చురుకైన సహకారం మరియు భాగస్వామ్యంతో పని వాతావరణాన్ని మెరుగుపరచడం ద్వారా కార్యాలయంలో ఉన్నప్పుడు ఉద్యోగులందరికీ ఎటువంటి గాయాలు మరియు అనారోగ్యం దరిచేరకుండా సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పని పరిస్థితులను అందించడానికి మరియు నిర్వహించడానికి: (ఎ) ఆరోగ్యం మరియు భద్రతా ప్రమాదాలను తగ్గించడానికి సహేతుకమైన మరియు ఆచరణాత్మక చర్యలను అమలు చేయడం ద్వారా సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పని వాతావరణం కోసం కృషి చేయడానికి (బి) అత్యవసర పరిస్థితులను సమీక్షించడం మరియు ప్రతిస్పందించడానికి  APL కట్టుబడి ఉంది.

మా QEHS లక్ష్యాలను కొనసాగించడానికి, మేము వీటికి కట్టుబడి ఉన్నాము:

- నాణ్యత కొరకు దీర్ఘకాలిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని  వాటిని సమీక్షించడం
- అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి మెరుగైన ప్రక్రియలతో మా ఉత్పత్తులు మరియు సేవల నాణ్యతను నిరంతరం మెరుగుపరచడం మరియు పునరుత్పాదక వనరులను ఉపయోగించి కొత్త ఉత్పత్తులను పరిచయం చేయడం
- మా ఉత్పత్తులు మరియు సేవల ద్వారా మా వినియోగదారులందరి అవసరాలను మరియు ఆకాంక్షలను అందుకొనుటకు ప్రయత్నించడం
- నాణ్యతపై నిరంతర నిబద్ధత యొక్క అవసరం గురించి సంస్థ అంతటా సమాచారాన్ని చేరవేయడం
- కాలుష్యాన్ని నివారించడానికి వనరులు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం మరియు సహజ వనరుల వినియోగం తగ్గించడం, పునరావర్తనం చేయడం, పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణాన్ని రక్షించడం
- వర్తించే అన్ని చట్టాలు, నియంత్రణ మరియు ఇతర అవసరాలకు అనుగుణంగా ఉండడం
- EHS పనితీరు నివేదికను పారదర్శకముగ ఆసక్తి గల వర్గాలకు అందుబాటులో ఉంచడం
- వృత్తి పరమైన ప్రమాదాలను తొలగించడం, ప్రమదావకాశాలను తగ్గించడం ద్వారా పని సంబంధిత గాయాలు మరియు అనారోగ్య నివారణకు సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పని పరిస్థితులను అందిచడం.
- ముడిపదార్థాలు మరియు ఉత్పత్తుల వినియోగము, నిర్వహణ, నిల్వ మరియు రవాణాకు సంబంధించిన వృత్తి పరమైన ఆరోగ్య సమస్యలను నివారించుటకు సరియైన మరియు నిర్దేశించబడిన భద్రతా విధానాలను సమర్థవంతముగ అమలు పరచడం.
- పని ప్రదేశంలొ ప్రతి ఒక్కరి ఆరోగ్యం మరియు భద్రతను నిర్ధారించడానికి తగిన సమాచారం, శిక్షణ, సూచనలను సమకూర్చుట మరియు పర్యవేక్షణ.
- పని ప్రదేశంలో సురక్షితముగా పనులు నిర్వహించుటకు తగిన సౌకర్యాలను, ఏర్పాట్లను కల్పించడం మరియు వాటి వినియోగాన్ని పర్యవేక్షించడం.
- సమర్థవంతమైన సమాచార వ్యవస్థ ద్వారా ఉద్యోగులలో భద్రతా మార్గదర్శకాలపై అవగాహనను కల్పించడం మరియు సురక్షితమైన పద్ధతిలో పనిచేయడానికి ప్రోత్సహిస్తూ వారిని జవాబుదారీగా చేయడం.
- భద్రతకు సంబంధించిన నియమ నిబంధనలను చట్టబద్ధంగ అమలు పరుస్తూ వాటికనుగుణంగా దిద్దుబాటు చర్యలు తీసుకొనడం
- పని ప్రదేశంలో ఉద్యోగుల ప్రవర్తన, క్రమశిక్షణ మరియు జవాబుదారీగా ఉంచుటకై నిర్దేశించబడిన చట్టభద్ధమైన చర్యలను అమలు చేయడం.
- సరియైన శిక్షణ మరియు ఉద్యోగుల ఒడంబడిక ద్వారా మానవ వనరుల నైపుణ్యము మరియు సామర్థ్యాన్ని మెరుగుపరచడం.

QEHS ఆచరణ లో  నిరంతర అభివృద్ధికి మేము వ్యాపార సంబంధిత లోటుపాట్లను మరియు అవకాశాలను గుర్తించే పద్ధతులను ఏర్పాటు చేస్తాము. నిర్దేశించబడిన లక్ష్యాలను మరియు నిర్వహణ యొక్క సామర్థ్యాన్ని తరచు తనిఖీ ప్రక్రియ ద్వారా లోటుపాట్లను సమీక్షిస్తాము. APL మార్గదర్శకాలతో నిరంతరంగా ముందుకు సాగుతూ - నాణ్యత, పర్యావరణ, ఆరోగ్యం మరియు భద్రతల పనితీరును మెరుగుపరచడం మా భవిష్యత్ వ్యాపార విజయానికి మూలాధారం.

ఈ విధానం సంస్థ లొ పనిచేయుచున్న ఉద్యోగులందరికీ వర్తించబడుతుంది మరియు దాని తరపున పనిచేసే వ్యక్తులందరికీ, ప్రజలకు మరియు ఇతర ఆసక్తిగల వర్గాలకు అందుబాటులో ఉంచబడుతుంది.

ANISH . T. MATHEW
OCCUPIER & DIRECTOR COMMERCIAL & CFO

Date: 07 Jul 2020